# ఇటూ-అటూ

రాత్రి తొమ్మి గంటలయింది.

సారథి అప్పుడే భోంచేసి, నోట్లో రెండు వక్క పలుకలు వేసుకుని గబగబ బట్టలేసుకుంటున్నాడు.

శారద మంచంలో నీరసంగా కదిలి, "మళ్ళీ ఎక్కడికండీ?" అని మెల్లగా అడిగింది.

ఆమె వంక చూడకుండానే తను వాచీ పెట్టుకుంటూ పొడిగా, "ఆఫీసుకు" అన్నాడు.

"రాత్రిళ్ళు కూడా ఆఫీసు పనేనా? వారం రోజుల్నుంచి రోజూ రాత్రుళ్ళు వెళ్ళుతున్నారుగా..."

ఆమె మాట పూర్తికాకుండానే, "ఇవ్వాళ్ళేకాదు ఇంకా నెల రోజులు ఈ పని వుంటుంది. రోజూ వెళ్ళాల్సిందే!" విసుగ్గా అన్నాడు.

పాపం, శారద మళ్ళీ మాట్లాడలేదు. తన వంక చూస్తూ, ప్రక్కలో వున్న పసిపిల్లాడి మీద చెయ్యి వేసుకుని అలాగే పడుకొని వుంది.

తనకు జాలేసింది. గొంతును కాస్త మదువుగా మార్చుకొని, "కాదు శారదా! మా ఆఫీసులో స్పెషల్ వర్క్ ఒకటి వచ్చింది. అది చేస్తే రెండువేలు దాకా వస్తుంది. వాటితో నీకు ముత్యాల గొలుసు చేయిద్దామని నేను చూస్తూంటే...." అన్నాడు.

"చేయించినప్పుడు చూద్దాంలెండి.... " చిక్కిపోయిన చెక్కిళ్ళమీదకు పల్చటి నవ్వు ప్రాకింది.

చేతిలో పౌడరేసుకొని చెంపలకూ, మెడకూ అద్దుకుంటూంటే శారద తన వంకే గోముగా చూస్తూండటం తను గ్రహింపక పోలేదు.

"కాసేపు నా దగ్గర కూర్చోండి - ఏవయినా కబుర్లు చెప్పండి......" ఆ గొంతులో ప్రేమా, దిగులూ, జాలి, అర్థింపూ తనకు తెలుస్తూనే వున్నా తను వాటిని పట్టించుకునే స్థితిలో లేడు. భార్య మంచంవైపుకు తిరిగేడు.

మంచాని కతుక్కుపోయి వుంది. పీక్కుపోయిన చెంపలూ, లోతుకు పోయిన కళ్ళూ; ఎముకల గూడులాగా వుంది. పైగా వెధవ పురిటి కంపొకటి.

తనకు కడుపులో దేవినట్లయింది. పైగా ప్రక్కన కూర్చొని కబుర్లు చెప్పటమా?

"లేదు శారదా, టైం అయిపోయింది-" అంటూ, ఆమె మారు మాట్లాడటానికి సందు ఇవ్వకుండా గదిలోంచి బయటకొచ్చేశాడు.

చెప్పులు తొడుక్కుంటూ వుంటే తల్లి పట్టుకుంది. "ఏరా, ఈ రోజు కూడా ఆఫీసు పనేనా? నీ దారిన నీవు ఆఫీసుపనంటూ రాత్రుళ్ళు యింట్లో వుండకుండా పోతే బిక్కు బిక్కు మంటూ ఆడపీనుగులం యిద్దరమే ఎలా వుంటాంరా? పైగా నీ పెద్దకొడుకు రాత్రుళ్ళు లేచి 'నాన్నా నాన్నా' అని ఏడుస్తూ కూర్చుంటాడు....."

ఆమె మాట్లాడుతూనే వుంది తను వీధిలోకి వచ్చేశాడు.

సెంటర్లో గాములు కిళ్ళీషాపులో స్పెషల్‌కిళ్ళీ కట్టించుకున్నాడు. ఘుమఘుమలాడే కిళ్ళీ నములుతూ ఫిల్టర్ సిగిరెట్టు వెలిగించి బస్సుస్టాండ్ వయిపు నడిచేడు.

బస్సుస్టాండ్ ప్రక్కనే వున్న మూడంతస్థుల ఆర్టీసీ ఆఫీసులోనే తను పనిచేసేది. లైట్లన్నీ ఆర్పేసిన ఆ ఆఫీసు నిద్రజోగుతున్న బ్రహ్మరాక్షసిలాగా వుంది.

తనలోతాను చిన్నగా నవ్వుకున్నాడు.

అవుట్ గేటు దగ్గర రిక్షా పట్టుకొని నిలబడ్డ రిక్షా సత్యం తనని చూసి పలకరింపుగా చిన్నగా నవ్వేడు. "ఇంత ఆలిసెం అయిందేం సార్? మీ కోసరం గంటసేపట్నించి సూత్తోన్నా" అన్నాడు.

అను మాట్లాడకుండా రిక్షా ఎక్కి కూర్చున్నాడు. రిక్షా ముందుకు సాగింది....

ఈ రిక్షా సత్యంతో తనకు గమ్మత్తుగా పరిచయం ఏర్పడింది. ఆ రోజు రాత్రి తను లక్ష్మీ టాకీసు ముందు నిలబడి సిగరెట్టు తాగుతున్నాడు. అప్పుడే ఫస్ట్‌షో వదిలారు. బయటికొస్తున్న రకరకా ఆడవాళ్ళను చూస్తున్నాడు తను.

వీడు రిక్షా ప్రక్కకు తీసికొచ్చి, "ఏం సార్ వెళ్ళుదామా?" అన్నాడు చిన్నగా నవ్వుతూ....

ఈ రిక్షా వాళ్ళు మనుషుల్ని ఎలా పసిగడతారో కదా!

అలాగే, ఇస్త్రీ బట్టలేసుకొని నీటుగా వుండే రిక్షావాళ్ళు ఏం చేస్తుంటారో తనలాటివాళ్ళకూ తెలుసూ.

"ఎక్కడ?" అని తను అడిగేడు.

'మీరెక్కండి సార్!" అన్నాడు.

తను రిక్షా ఎక్కేడు, ఎలాటి జంకూ లేకుండా, వీడ్ని చాలా రోజులుగా ఈ సెంటర్లోనే చూస్తోన్నాడు తను. ఏవయినా వెర్రి వేషాలేస్తేమళ్ళీ రేపు దొరకడూ?

ఆ రాత్రి వాడు తీసికెళ్ళిన చోట మర్యాదగా చాలా గుట్టుగా సుఖాన్ని కొనుక్కున్నాడు.

మళ్ళీ మర్నాడు తను ఆ సెంటర్ కెళ్ళాడు. తనని చూసి స్నేహపూర్వకంగా నవ్వి, "ఇవ్వాళ క్రొత్త చోటుకెళ్లుదాం రాండి!" అన్నాడు.

దార్లో ఏం సార్, "ఆడోళ్ళు వూర్లో లేరా?" అని అడిగేడు చనువుగా.

తను, "వున్నారోయ్ - కాని పురుడు పోసుకున్నారు" అన్నాడు.

"అట్టా సెప్పండి! లేకపోతే తమరులాంటోళ్ళు ఇట్టా రారు! నా కెరికే!"

శారద మొదటిసారి వాళ్ళ పుట్టింట్లోనే పురుడు పోసుకుంది. అప్పుడు తను ఇలాటి వెర్రి వేషాలు

య్యలేదు. పెళ్ళయిన క్రొత్త కాబట్టి, తన శారద యిచ్చిన మధురానుభవాలను తల్చుకుంటూ, ఆమె ందర రూపాన్ని మనస్సులో మలచుకుంటూ విరహం వొలకబోస్తూ ప్రేమలేఖలు రాసేవాడు. ాత్రుళ్ళు సెక్సు పుస్తకాలు తెచ్చుకుని చదువుకుంటూ, సిన్మాలు చూస్తూ కాలక్షేపం చేసేవాడు.

రెండో కాన్పుకు పుట్టింటికెళ్ళకూడదని ఇక్కడే వుండిపోయింది. తొమ్మిదో నెల వచ్చేవరకు ాత్రుళ్ళు శారదను యిబ్బంది పెట్టుతుండేవాడు. ప్రసవించడం చాల కష్టమయ్యేసరికి అమెరికన్ ఆసుపత్రిలో జాయిన్ చేశాడు. మళ్ళీ మరో జన్మ ఎత్తినట్లే! ఆర్నెల్ల వరకు మంచం దిగకూడదు. చాల ాగ్రత్తగా వుండాలన్నారు. డిశ్చార్జ్ చేసే రోజున లేడీ డాక్టరు తనని ప్రక్కకు పిలిచి, "మీరీ ఆర్నెల్లూ ఆమె ోలికి పోకూడదు!" అని గట్టిగా హెచ్చరించి ముసిముసిగా నవ్వింది.

ఉత్తరం రాసి తోడుకు తన తల్లిని పిలిపించాడు.

శారద చాల నీరసించిపోయింది. రక్తం చాలా పోయింది. వొళ్ళంతా కండతో మిసమిసలాడుతుండే ారద ఎముకల గూడయిపోయింది. చాల వికారంగా తయారయింది. చూస్తోంటే డోకు వచ్చేటట్లుంది.

ఆర్నెల్లు స్త్రీ సంపర్కం లేకుండా ఎలా గడపటం? ఎలా నిగ్రహించుకోవాలి? ఈ కోర్కెలను ఎలా అదుపులో పెట్టుకోవాలి? వెధవ సెంటిమెంట్స్ కోసం మాంచి యౌవ్వనాన్ని ఆర్నెల్లు ఎండకట్టాలా? షీర్ ాన్సెన్స్!!..... ఇలా అనుకొంటూ ఆఫీసుల్లోనూ, బస్సుల్లోనూ, సిన్మా హాలు గేట్ల దగ్గర 'ఆకలి చూపులు' ూస్తుండగా ఈ రిక్షా సత్యం గాడు తనని పసిగట్టేడు.

వరసగా వారంరోజులు రాత్రుళ్ళు ఇక్కడా అక్కడా త్రిప్పేసరికి వాడికే విసుగు పుట్టినట్లుంది; ఒకరోజు, "ఈ చిలక్కొట్టుళ్ళు ఎందుకు సార్? ఒక మాంచి పిల్ల వుంది. కాలేజీలో కూడ చదివింది. ెలకింతని యిచ్చి కీప్ చేసేయండి." అన్నాడు.

"పర్మనెంట్‌గా నాకెందుకోయ్?"

"టెంపరవారీగానే పెట్టుకోండి సార్, నెలంటే నెలా, మూణ్ణెల్లంటే మూణ్ణెల్లూ మీ యిష్టం. అసలు ిరొక్కసారి ఆ పిల్లను చూస్తే మీరే వదల్నంటారు" అన్నాడు. తను సరే అన్నాడు.

నిజంగానే రజనీని చూశాక తనకు వదలబుద్ధి కాలేదు. వాళ్ళక్క పెట్టిన షరతులకన్నీ ొప్పుకున్నాడు.....

నెలకి 'ఇంత' అంటే, 'అంత'తోనే ఆగిపోలేదు. సిన్మాలకనీ, చీరెలకనీ, స్నో పౌడర్లకనీ, తన దగ్గర ాగానే గుంజారు. ఆ పిల్ల దగ్గర్నుంచి తను పొందుతున్న దానికి ఏమిచ్చినా ఫర్వాలేదనిపించింది ారధికి.

ఆ దెబ్బతో అంతకు ముందున్న బ్యాంక్ బేలన్సూ అయిపోయింది, తల్లి తీసికొచ్చిన పంట డబ్బూ అయిపోయింది. పైగా నోట్లు రాసి వడ్డీలకు అప్పులు తీసికొవల్సి వచ్చింది. ఆ అప్పులు తీర్చడానికి భార్యకు తను ఆశపెట్టిన ముత్యాలగొలుసు చేయించకపోగా ఆమె పెద్ద గొలుసు తాకట్టు క్రింద కెళ్ళింది. అయినా సారధి బాధపడలేదు. ఆ రజనీ యిచ్చిన అనుభవాన్ని గుండెల్లో పదిలంగా దాచుకున్నాడు.

ఆ తర్వాత శారద చాలసార్లు, "మీ స్పెషల్ వర్క్ డబ్బులు ఇంకా రాలేదేమండీ?" అని అడిగేది.

"వస్తాయి స్పెషల్ వర్క్ చెయ్యగానే చేతిలో పోస్తారనుకుంటున్నావా?" అని చిరాకుపడేవాడు.

* * *

.... ఇది జరిగి దాదాపు రెండు సంవత్సరాలయింది.

గతం గుర్తుకొచ్చి సారధి చిన్నగా నవ్వుకున్నాడు. ఇప్పుడా రజనీ ఎక్కడుందో? మదరాసుకెళ్ళి సిన్మాలలో జేరిందని ఆ మధ్య ఎవరో అన్నారు. నిజానికి సిన్మాస్టార్ కావల్సిన హొయలున్నాయి రజనీకి.

- సారధి ప్రక్కకు వత్తిగిల్లేసరికి తుంటి బాధనిపించింది.

పదిరోజుల క్రితం సారధికి స్కూటర్ ఏక్సిడెంట్ అయింది. కుడికాలు తుంటెముకా, ఎడం చెయ్యి ఎముకా విరిగేయి. ఆర్నెల్ల వరకు మంచంలోంచి కదలటానికి వీల్లేదన్నారు.

ఇంతలో శారద భోజనం కేరియర్ తీసికొని హడావుడిగా వచ్చి, "పాడు సిటీ బస్సు లేటయిపోయింది. మీకు ఆకలేస్తుందా?" నొచ్చుకుంటూ అడిగింది.

తను మాట్లాడలేదు. ఆమె వంక చూస్తూండిపోయాడు. శారద ఎంత ఆరోగ్యంగా, అందంగా, మిసమిసలాడుతూంది! ఇద్దరు పిల్లల తల్లి అంటే ఎవరూ నమ్మరు. అంత అందంగా, లేతగా వుందనుకున్నాడు మనస్సులో.

పాపం, శారద, ఈ ఆర్నెల్లూ తన కోసం ఎంత కష్టపడాలి? ఈ ఆర్నెల్లూ ఆమెకు తనేం సుఖాన్ని ఇవ్వగలడు? ఆమె తన లైంగిక వాంఛలను ఎలా కంట్రోల్ చేసుకుంటుంది.... ఇంకాపైన ఆలోచించాలంటే సారధికి భయమేసింది.

- 'యువ' మాసపత్రిక *(1981)*

★